AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir.No.08/2021/SP/TS** **Date: 10-02-2021**

జిల్లా అధ్యక్షులకు మరియు కార్యనిర్వాహక అధ్యక్షులకు,

ఆత్మీయ సాయిరాం!

శ్రీ సత్యసాయి విద్యావాహిని కార్యక్రమం ఇప్పటి నుండి శ్రీ సత్యసాయి సేవా సంస్థ, తెలంగాణతో సంపూర్ణంగా అనుసంధానింబడినది అని తెలియజేయుటకు సంతోషిస్తున్నాను.

భగవానుని కృపతో మనకు లభించిన ఈ మహత్తర సేవా కార్యమును ముందుకు తీసుకువెళ్లే క్రమములో స్వామివారు నిర్దేశించిన లక్ష్యసాధన కొరకై విద్యావాహిని కోర్ టీమ్ తో సన్నిహితంగా కలిసి పనిచేయవలసిన ఆవశ్యకత ఉన్నది.

శ్రీ సత్యసాయి విద్యావాహిని యొక్క ప్రధాన ఉద్దేశ్యం **IIEP - Insightful, Inspirational, Enjoyable and Participative** – అనే కోణములలో విద్యను అందించటం. ఈ కార్యక్రమంలో భాగంగా గత పది సంవత్సరాలలో పాఠ్యప్రణాళికకు సంబంధించిన విషయ రూపకల్పనలోను, వాటిని పటిష్ఠపరచటంలోను విశేషమైన కృషి జరిగింది. భారత ప్రభుత్వం శ్రీ సత్యసాయి విద్యా వాహిని రూపొందించిన పాఠ్యాంశాలను గుర్తించి వారి దీక్షా పోర్టల్ లో పొందు పరచటానికి ఆమోదించి, తద్వారా దేశ వ్యాప్తంగా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు అన్ని బోర్డులకు సంబంధించిన నాణ్యమైన పాఠ్యాంశాలను అందుబాటులోకి తేవడమైనది.

– రెండవ పేజీ

ప్రస్తుతం మన రాష్ట్రంలో శ్రీ సత్యసాయి విద్యా వాహిని కార్యక్రమ అమలులో భాగంగా శ్రీ సత్యసాయి విద్యా సంస్థలలో పని చేయుచున్న ఉపాధ్యాయుల ఆంగ్ల భాషా ప్రావీణ్యాన్ని పెంపొందించాలని **PYF (Phone Your Friend)** కార్యక్రమాన్ని రూపొందించారు. దీనిలో భాగంగా గ్రామీణ పాఠశాల ఉపాధ్యాయులతో వారానికి **3, 4** మార్లు షుమారు **15** నిమిషాల పాటు ఫోన్ లో ఆంగ్లభాషలో మాట్లాడి వారి ప్రావీణ్యాన్ని పెంపొందించడానికి వాలంటీర్ల అవసరం వున్నది.

అందుకొరకు జిల్లా అధ్యక్షులు,  కార్యనిర్వాహక అధ్యక్షులు తమ జిల్లాల నుండి PYF సేవా నిర్వహణ సామర్థ్యం కలిగిన వాలంటీర్ల వివరాలను (పేరు, ఫోన్ నెంబర్, ప్రొఫెషన్) ఫిబ్రవరి **20**వ తేదీ లోగా ఈ క్రింది సమన్వయకర్తలకు పంపించవలెను. మొదటి విడతలో **100** మంది వాలంటీర్లు వారి భాషా సామర్థ్యం బట్టి ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయబడతారు.

పై కార్యక్రమమును ముందుకు తీసుకువెళ్ళుటకు భగవాన్ అనుగ్రహ ఆశీస్సులతో రాష్ట్ర సమన్వయకర్త శ్రీ కె.వి.ఎల్.ఎన్. సీతారామశర్మ (రాంబాబు, **9849054102**) గారు మరియు

శ్రీ ఎమ్.ఆర్.కె.ప్రసాద్, శ్రీ సత్యసాయి విద్యావాహిని వ్యవహారకర్త (**98492 49997**) కలిసి సంయుక్తముగా రాష్ట్ర స్థాయిలో వ్యవహరించెదరు.

వీరికి మీయొక్క పూర్తి సహాయ సహకారములును అందించి, భావితరాలకు నాణ్యమైన విద్యనందించే ఉపాధ్యాయులను రూపొందించే ఈ బృహత్తరమైన సేవలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరు.

‘‘*శీల నిర్మాణమే విద్య పరమావధి*’’

ప్రేమతో,
సదా సాయి సేవలో,

పి.వెంకట్రావ్